క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో 11కేవీ విద్యుత్ లేన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ రోడ్డు, ప్రకాశంబజార్, మాన్యంచెల్క ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు, అందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

'నీలగిరి కవుల చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నారాయణరెడ్డి

రామగిరి (నల్లగొండ) : హైదరాబాద్‌లోని బోయి విజయభారతి వేదికపై శుక్రవారం రాత్రి జిల్లాకు చెందిన పున్న అంజయ్య రచించిన 'నీలగిరి కవుల చరిత్ర' అనే రెండు భాగాలు పుస్తకాన్ని చరిత్ర పరిశోధకుడు, సాహిత్య విమర్శకుడు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, రచయితలు, కవయిత్రులు పాల్గొన్నారు.

ఈ సేవా కేంద్రం ప్రారంభం



ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్జీలు కుమారి మంజుల సూర్యావర్, షేక్ ఆరీఫ్

నకిరేకల్ : పట్టణంలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సేవా కేంద్రాన్ని శనివారం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కుమారి మంజుల సూర్యావర్, జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. డిజిటలైజేషన్ ద్వారా సత్వర సేవలు సాధ్యపడతాయన్నారు. సాంకేతంగా ఆన్‌లైన్ ద్వారా ప్రజలకు న్యాయవ్యవస్థను చేర్చాలనే లక్ష్యంతో ఈ సేవా కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేంద్రాలతో న్యాయవాదులు తమ ఫైల్‌ను ఫైలింగ్ చేయవచ్చన్నారు. ఎన్‌రోల్‌మెంట్లను తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ కళామండలి నూతన కమిటీ ఎన్నిక



దినేష్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

కేతేపల్లి : మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో మాదిగ కళామండలి గ్రామకమిటీ సమావేశాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొంగరి సైదులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా సూరారపు దినేష్, ప్రధాన కార్యదర్శిగా సూరారపు లింగరాజు, గౌరవ అధ్యక్షుడిగా వంటిపాక రాజు, ఉపాధ్యక్షుడిగా సూరారపు ఉపేందర్, కోశాధికారిగా బొజ్జ సందీప్, సహాయ కార్యదర్శిగా సూరారపు గణేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొంగరి సైదులు మాట్లాడారు. 2025 ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు- వెయ్యి గొంతుకల ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీని సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.

బెల్ట్ దుకాణాలు మూసివేయించాలని వినతి



పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నకిరేకల్ (శాలిగౌరారం) : శాలిగౌరారం మండలంలోని శాలిలింగోటం గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణాలు మూసివేయించాలని శనివారం గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మాణం చేసి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడారు. గ్రామంలో ఉదయం 4గంటల నుంచి రాత్రి 12గంటల వరకు బెల్ట్‌షాపుల వద్ద మద్యం సేవించి ఇష్టారీతిగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. కూలీకి వెళ్లి వచ్చాక ప్రశాంతత లేకుండా వ్యవహరిస్తున్నారని మహిళలు వాపోయారు. ఈ మద్యంతో సంసారాల్లో చిచ్చు రేపుతున్నారని అన్నారు. వెంటనే గ్రామలో అన్ని బెల్ట్‌దుకాణాలను మూసివేయించాలని కోరారు.

రోడ్డు విస్తరణలో జాప్యం

- నిధులు మంజూరై ఏడాది కావస్తున్నా నేటికీ ప్రారంభంకాని పనులు
- వాహనాల దుమ్ముతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



మార్కెట్‌రోడ్డుపై వాహనాల రాకపోకలతో వస్తున్న దుమ్ము



రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం (ఫైల్)

నకిరేకల్ : రెండు నియోజకవర్గాలను కలిపే నకిరేకల్ – కడపర్తి రహదారి విస్తరణలో పనుల్లో జాప్యం జరుగుతుంది. ఈ రోడ్డు విస్తరణకు నిధులు మంజూరై ఏడాది కావస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే వాహనదారులు హడలెత్తిపోతున్నారు. ప్రధానంగా ఈ రోడ్డులో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో దుమ్ము లేచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసాలు, దుకాణాల్లోకి వ్యాపించి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ రహదారిలో శాలిగౌరారం మండలం నుంచి 20గ్రామాలకు చెందిన దాదాపు 10వేల మంది నిత్యం నకిరేకల్ పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. అదే విధంగా శాలిగౌరారం, మోత్కూర్, అడ్డగూడూరు, నార్కట్‌పల్లి మండలాల వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర ఆటోలు, ద్విచక్రవాహనదారులు ఈ రహదారిలోనే నిత్యం ప్రయాణాలు సాగిస్తుంటారు. ప్రధానంగా పట్టణంలోని పన్నాలగూడెం మూలమలుపు నుంచి నకిరేకల్ శివారులోని సిరాంచ బైపాస్ వరకు ఉన్న మూడు కిలోమీటర్ల మేర ప్రధాన రహదారి ఇరుకుగా భారీ గుంతలమయంగా మారింది. ఈ రహదారిలోనే వ్యవసాయ మార్కెట్, రైస్‌మిల్లులు కూడా ఉన్నాయి.

రూ.10కోట్ల నిధులు మంజూరు..

పట్టణం కేంద్రం నుంచి సిరాంచ బైపాస్ వరకు సమారు మూడు కిలోమీటర్ల మేర ఉన్న మార్కెట్ రోడు విస్తరణకు స్టేట్ ప్లాన్ నుంచి రూ.10కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు మార్చి 13న ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన చేశారు. కానీ నేటి వరకు పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

దుమ్ముతో నరకయాతన..

ఈ దారిలో నిత్యం ధాన్యం లారీలతో పాటు, ఇసుక ట్రాక్టర్లు ప్రయాణిస్తుండడంతో పన్నాలగూడెం, మార్కెట్‌రోడ్డులోని ఇరువైపులా ఉన్న నివాసాలు, దుకాణదారులు దుమ్ము, దూళితో నరకం అనుభవిస్తున్నారు. తమ గృహాలు, దుకాణాలు దుమ్ముతో నిండిపోతున్నాయని, దీంతో తాము అనారోగ్యం పాలువుతున్నామని వాపోతున్నారు. ఈ రోడ్డు సింగిల్ రోడ్డుగా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించడంలో పలు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించి సమస్యలను పరిష్కరించాలని పట్టణ ప్రజలతో పాటు, ఇతర మండలాల ప్రజలు కోరుతున్నారు.

దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నాం



నకిరేకల్ నుంచి నెల్లిబండ శివారులోని పత్తిమిల్లు వరకు మూడు కిలోమీటర్ల మేర రహదారి గుంతలమయంగా మారింది. వాహనాలు ప్రయాణించేటప్పుడు ఈ గుంతలోని దుమ్ము లేచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసాలు, దుకాణాల్లోని వారు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ రోడ్డులో ఇసుక ట్రాక్టర్లు అధికంగా వస్తుండడంతో దుమ్ము లేచి షాపుల్లో నిండుతోంది. దీంతో దగ్గ సమస్యలతో బాధపడుతున్నాం. ఈ రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించి సమస్యను పరిష్కరించాలి.

– రాసమల్ల సైదులు, సెలూన్ నిర్వాహకుడు, మార్కెట్ రోడ్డు

అందరి సహకారంతోనే పట్టణం అభివృద్ధి

- మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పాలకవర్గం సహకారంతో పట్టణాన్ని ఏడాది కాలంలోనే వందల కోట్లతో అభివృద్ధి చేసుకోవడం సాధ్యమైందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది కావస్తుందని, దానిలో మూడు నెలలు ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు. పట్టణంలో రూ.216కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో కూడా ఇంకా పనులు మొదలు పెట్టలేన్నారు. రూ.56కోట్లతో 9 తాగునీటి ట్యాంకుల నిర్మాణం జరుగుతుందన్నారు. యూజీడీ వేసిన తర్వాతనే సీసీరోడ్లు నిర్మాణం చేపడుతున్నామని, 15వార్డుల్లో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. తమకు ఏవార్డుపై వివక్ష లేదని, అందరు ఓట్లు వేస్తేనే గెలిచినట్లు తెలిపారు. శ్మశానవాటికలు, పార్కులలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో 1000లైట్లు మంజూరు చేయించుకున్నామని తెలిపారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు వార్డుల్లోని పలు సమస్యలపై ప్రస్తావించారు. అంతకు ముందు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, మాజీ వైస్‌చైర్మన్ ముజాయిత్ అలీ మరణం పట్ల పాలకవర్గ సభ్యులు మౌనం పాటించి సంతాపం తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్‌అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు ఖయ్యూంబేగ్, అభిమన్యు శ్రీనివాస్, పిల్లి రామరాజు, ధనలక్ష్మి, ఈఈ రాములు, అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు పరిశీలన

స్థానిక మున్సిపల్ కార్యాలయం పైఅంతస్తులో కౌన్సిల్ సమావేశాల కోసం నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి శనివారం పరిశీలించారు. పనులపై సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచనలు చేశారు. ఆయన వెంట వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు మారగోని నవీన్‌కుమార్‌గౌడ్, ప్రదీప్‌నాయక్, ఇంతియాజ్, తదితరులు ఉన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

చండూరు : మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణ చుట్టూ నిర్మించనున్న ప్రహరీ నిర్మాణ పనులను ఆ సంఘం అధ్యక్షురాలు కోడి సుష్మవెంకన్న శనివారం ప్రారంభించారు. సహకార సంఘం నిధుల నుంచి రూ.13లక్షలతో పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ గుండ్లమల్ల శ్రీనివాసులు, డైరెక్టర్లు బోడ అంజనేయులు, కట్ట భిక్షం, చింత శకుంతల, మిట్టపల్లి రాజు, చెరుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి



సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

చిట్యాల : నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను చిట్యాలలో ఏర్పాటు చేయాలని మండలానికి చెందిన అఖిలపక్ష పార్టీల నాయకులు, వివిధ ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో ఇంటిగ్రేటేడ్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రుద్రవరం సునీల్ అధ్యక్షతన స్థానికంగా అఖిలపక్ష పార్టీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో వివిధ రకాల ప్రభుత్వ గురుకుల పాఠశాలలు ఉన్నాయని, చిట్యాల మండలంలో ఇప్పటి వరకు ఎలాంటి గురుకుల పాఠశాల ఏర్పాటు కానందున చిట్యాలలో ఇంటిగ్రేటేడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరారు. సమావేశంలో డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి శంకర్, ఏరసాని గోపాల్, చేకూరి గణేష్, బీఎస్పీ నాయకులు గ్యార మారయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, చిత్రగంటి ప్రవీణ్, బీజేపీ జిల్లా నాయకులు కన్నబోయిన మహాలింగం, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వడ్డెగాని మహేష్, నాయకులు మేడి హరికృష్ణ, దేశపాక రాజేష్, పోల్లేపల్లి సత్యనారాయణ, పోకల యేసురత్నం, రుద్రవరం కుమార్, దశరథ, సహదేవులు పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను సందర్శించిన విద్యార్థులు



ఇన్ఫోసిస్ క్యాంపస్ వద్ద నల్లగొండ ఎన్‌జీ కళాశాల విద్యార్థులు

రామగిరి(నల్లగొండ) : క్షేత్రస్థాయి పర్యటనతో భాగంగా పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు శనివారం హైదరాబాద్‌లోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను సందర్శించారు. ఈ పర్యటనలో విద్యార్థులు అక్కడ ఉన్న ఉద్యోగులతో మాట్లాడి సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో కెరియర్‌కు అవసరమయ్యే అంశాలు, రిక్రూట్మెంట్ ప్రాసెస్‌పై అవగాహన పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. కొత్త టెక్నాలజీలను నేర్చుకుని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని కెరియర్‌లో ఉత్తమ ప్రతిభ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఓఈ బి.నాగరాజు, టీఎస్కేసీ సమన్వయకర్త డాక్టర్ ఎం.అనిల్, కంప్యూటర్ సైన్స్ హెచ్ఓడి వెంకటరమణ, తౌసిఫ్, కిరణ్‌కుమార్, రమ ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామపరిధిలో గల సర్వే నంబర్ 410లోని భూములను ఆక్రమించుకునేందుకు ఆ భూముల పట్టాదారులు, కబ్జాదారులపై గూడూరు మమతారెడ్డి భర్త మధుసూదన్‌రెడ్డి పోలీసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, సర్వే చేసి మా భూములను కాపాడి తమకు న్యాయం చేయాలని ఎల్లారెడ్డిగూడెం గ్రామస్తులు శనివారం తహసీల్దార్ వెంకటేశ్వర రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడారు. ఆ భూముల్లో మా తాత ముత్తాతలకు సంబంధించిన శ్మశానాలు ఉన్నాయని, ప్రస్తుతం అక్కడ తమ పశువుల దొడ్లు, మరికొంత భూములను సాగు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆ కాలం నుంచి తాము పట్టాలో, కబ్జాలో ఉన్నామని, ఆ భూములతో గూడూరు మమతారెడ్డికి ఎటువంటి సంబంధం లేదని, మాపై దౌర్జన్యం చేసి భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని వాపోయారు. వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బొడ్డుపల్లి కోటయ్య, శ్రీనివాస్, సైదమ్మ, లింగయ్య, రాచకొండ శంకర్, భిక్షం, అంతటి అంజమ్మ, కొరివి భిక్షం, బొడ్డుపల్లి నరేష్, అండాలు, ధనుంజయ్య, వంకరయ్య, తదితరులు ఉన్నారు.

వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

నల్లగొండ టౌన్ : ఉపాధితో సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 40లక్షల మంది భూమి లేని పేదలున్నారని అందులో కేవలం 10లక్షల మందికి సరిపోను బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించిందన్నారు. సమావేశంలో బొజ్జ చిన్నవెంకులు, కంబాలపల్లి ఆనంద్, పిల్లుట్ల సత్యం, మారయ్య, భిక్షం పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు రూ.1.25లక్షల విరాళం

నకిరేకల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిభావంతులను మరింత ప్రోత్సహించడానికి ప్రతి ఏటా స్వర్ణ పతకాన్ని అందించేందుకు మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ఏసీబీ హెడ్ కానిస్టేబుల్ చొగోని యాదగిరిగౌడ్ తన కుమారుడు శ్యాంప్రసాద్ జ్ఞాపకార్థంగా కళాశాలకు రూ.1.25లక్షల నగదును విరాళంగా అందజేసినట్లు ప్రిన్సిపల్ బెల్లి యాదయ్య శనివారం తెలిపారు. ఈ నగదును డిపాజిట్ చేసి వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం శ్యాంప్రసాద్ పేరు మీద ప్రతిభకలిగిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్ అందజేస్తామన్నారు.

బాలికలు కష్టపడి చదవాలి

మర్రిగూడ : బాలికలు కష్టపడి చదివినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సీఐ నవీన్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నాంపల్లి సర్కిల్ కార్యాలయంలో బెంగుళూరుకు చెందిన చైల్డ్ రైట్ అండ్ యూ ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పూరి బడాయి – దేశ్‌కి బళాయి వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి, డీటీ తారక రామన్, ఆర్ఐ శ్రీనివాస్, మహిళా పోలీసులు శిరీష, గీత, మాజీ సర్పంచ్ నూన్సావత్ సక్కుబాయి, విచ్చునాయక్, మహేశ్వరం, సతీష్, కంచుకట్ల సుభాష్, ఫ్లోరైడ్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి



నల్లగొండ రూరల్ : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు



నార్కట్‌పల్లి : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

నల్లగొండ రూరల్ : గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుచేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ అన్నారు. శనివారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సైదులు, ఎల్లేష్, రేణుక, ప్రణయ్, నాగమణి, శంకరయ్య, యాదగిరి ఉన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

చిట్యాల : గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమ్మెకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య, పట్టణ కార్యదర్శి బొబ్బలి సుధాకర్ రెడ్డి, బీఎస్పీ జిల్లా నాయకుడు గ్యార మారయ్య, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డెగాని మహేష్ మద్దతు తెలిపారు. సమ్మెలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మహంకాళ బాలమ్మ, సిరిపంగి యాదయ్య, వలిగొండ లింగయ్య, గ్రురం లింగస్వామి, సత్తమ్మ, గణేష్, వసంత, సువర్ణ, శంకరయ్య, నర్సింహ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మంద ఎల్లయ్య, కల్లూరి యాదగిరి, చెరుకు పెద్దులు, కొప్పు శ్రవణ్, దండు రవి, యాదయ్య, గాలయ్య, తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి ధర్నా

కట్టంగూర్ : గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పంచాయతీ కార్మికులు తమ విధులు బహిష్కరించి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శనివారం టోకెన్ సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య, మండల అధ్యక్షుడు నర్సింగు శ్రీను, ఉపాధ్యక్షుడు కె.వినోద్, వెంకటయ్యగౌడ్, రామలింగయ్య, జానయ్య, యాదమ్మ, ముత్తయ్య, మధు, బెల్లి లింగయ్య, వినోద్, రేణుక, గిరి, ఎల్లమ్మ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె

చండూరు : తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేపడతామని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల కన్వీనర్ జేర్రిపోతుల ధనుంజయ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన టోకెన్ సమ్మెలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, పుష్పలత, వెంకటేశ్వర్లు, వెంకటాచారి, కృష్ణయ్య, భిక్షయ్య, మహేందర్, నగేష్, కలమ్మ, మల్లయ్య, భిక్షం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రెడ్డిమల్ల యాదగిరి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన టోకెన్ సమ్మె రెండో రోజు కొనసాగింది. కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎర్రగోని లింగయ్య, నూకల పెద్దమ్మ, ఎర్ర అరుణ, వంపు యాదయ్య, మోహన్, అండాలు, సుజాత, పార్వతమ్మ, శాంతి, చంద్రమ్మ, సత్యనారాయణ, ముత్యాలు, చంద్రయ్య, దశరథ, భిక్షం, పద్మ పాల్గొన్నారు.

కనగల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహించిన టోకెన్ సమ్మెలో పాల్గొని మాట్లాడారు.

ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చండూరు : మండలంలోని పుల్లెంల గ్రామానికి ప్రత్యేకంగా ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ బీజేపీ నాయకులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డితో కలిసి శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంపీటీసీ స్థానానికి సరిపడా 2447 ఓట్లు గ్రామంలో ఉన్నందున ఆ గ్రామానికి మాత్రమే ఎంపీటీసీగా ఏర్పాటు చేసి అదనంగా ఉన్న ఇడికూడ గ్రామంతో పాటు చిన్న గ్రామపంచాయతీలను కలిపి మరొక ఎంపీటీసీ స్థానంగా ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు బొబ్బలి మురళీమనోహర్‌రెడ్డి, లింగస్వామి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, శివకుమార్, శాంతిస్వరూప్ ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



కానిస్టేబుళ్ల సామగ్రిని పరిశీలిస్తున్న డీఎస్పీ

నల్లగొండ క్రైం : పట్టణ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను శనివారం డీఎస్పీ శివరాంరెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డు నిర్వహణ, విధి నిర్వహణలో సిబ్బంది పనితీరును ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టూటౌన్ ఎస్ఐ నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

నకిరేకల్ (శాలిగౌరారం) : పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శాలిగౌరారం మండలంలోని చిత్తలూరు గ్రామంలో శనివారం మాల మహానాడు ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాల యువజన నాయకులు వీర నాయకం కిరణ్, నరేష్, అనంతరావు, దాసరి దేవ చిత్తం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

నకిరేకల్ : ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కళాకారుల కవాతు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ కాటెపాక శంకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ అన్నారు. శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన కళాకారుల కవాతు మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ అమలు కోసం జనవరి 3న ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న చేపట్టే రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కళాకారుల కవాతు మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పనికెర రమేష్, అధ్యక్షుడిగా వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా వేముల వెంకన్న, కోశాధికారిగా దాసరి శంకర్ ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ రాణి, ఎర్ర అనుదీప్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొంగర సైదులు, బట్ట శ్రీనివాస్, మొలుగురి సోమయ్య పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగుల మౌనదీక్ష



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నల్లగొండ టౌన్ : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు శనివారం గాంధీ టోపీలు ధరించి మౌనదీక్షతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎం.కృష్ణ, రాజు, మహేందర్, క్రాంతికుమార్, చంద్రశేఖర్, గుమ్మల మంజులరెడ్డి, నీలాంబరి, సావిత్రి, పుష్పలత, వెంకట్, వెంకటేశ్వర్లు, నాగయ్య, నాగరాజు, రవి, లలిత, శ్రీనివాస్, వసంత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళికామాత అమ్మవారికి వడిబియ్యం



వడిబియ్యం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

నకిరేకల్ : పట్టణంలోని శ్రీకాళికామాత ఆలయంలో శ్రీశైవ క్షేత్ర వనితాశక్తి ధర్మోరక్షిత ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం అమ్మవారికి వడిబియ్యం పోసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కాళికామాత అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, ట్రస్ట్ డైరెక్టర్ గర్రె ఝాన్సీ, సోమ కృష్ణవేణి, పాలవరపు శాంత, బెలిద కల్పన, గర్రె ప్రభావతి, నాగమణి, కందగట్ల భవాని, బ్రహ్మదేవర గాయత్రి పాల్గొన్నారు.

ప్రభుత్వం పింఛన్లు పెంచాలి

మర్రిగూడ : ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6వేలు, వితంతువులకు, వృద్ధులకు, ఇతరులకు రూ.4వేల పింఛన్ ఇవ్వాలన్నారు. అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మేతరి రాములు, మహిళా అధ్యక్షురాలిగా పోలె కావేరితో పాటు మరో పదిమందిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పెరిక శ్రీనివాస్, నరసింహ, రంగారెడ్డి, జంగయ్య, సలీం, ఈశ్వర్ పాల్గొన్నారు.